ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 22 , మార్చి 2024 | పేజీలు : 04

## హుజూర్‌నగర్‌కు ఐటిఐ కళాశాల

**కళాశాలకు రూ.41.28కోట్ల నిధుల మంజూరు**

**ప్రతిఏటా 110 మంది విద్యార్థులకు లబ్ది**

**హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు ప్రజలు**



మెయిన్ లో...

# సొంత పార్టీ బిఆర్‌ఎస్ ఎంపిటిసిలే తిరుగుబాటు



**ప్రజాపక్షం/ మర్రిగూడ :** మర్రిగూడ బిఆర్‌ఎస్ ఎంపిపి మెండు మోహన్ రెడ్డిపై సొంత పార్టీ ఎంపీటీసీలే తిరుగుబాటు బావుట ఎగురవేశారు. దీంతో ఈ నెల 30న ఎంపిపి పై అవిశ్వాసము పెట్టడానికి చండూరు ఆర్డీవో ఆదేశాలు జారీ చేయడంతో మర్రిగూడ ఎంపిడిఓతో ఎంపిటిసి సభ్యులకు నోటీసులను జారీ చేశారు. మర్రిగూడ మండల పరిధిలో 11 మంది ప్రాదేశిక సభ్యులు ఉండగా ఐదుగురు బిఆర్‌ఎస్ సభ్యులు బిజెపికి చెందిన ముగ్గురు సభ్యులు మద్దతుతో తిరుగండ్లపల్లి ఎంపిటిసి సభ్యులు గండికోట రాజమణి హరికృష్ణ, ఎంపిపిపై అవిశ్వాసానికి ఎనిమిది మంది సభ్యులతో దేవరకొండ ఆర్‌డిఓకు దరఖాస్తు చేసుకున్నారు. అప్పట్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విభేదిస్తూ గండికోట రాజమణి హరికృష్ణ బిజెపి సభ్యులతో కలిసి ఎంపీపీ పై అవిశ్వాసము పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీలపై వచ్చిన అవిశ్వాసాలను ప్రభుత్వము సీరియస్ గా తీసుకొని పాత కొత్త నిబంధనలను చేరుస్తూ అవిశ్వాసాలను కొట్టి పారవేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎంపిపిలపై వచ్చిన అవిశ్వాసాలను పెట్టకుండా ప్రభుత్వము నిలిపివేసింది.. ఎంపీపీ రేసులో ఉన్నవారు హైకోర్టుకు వెళ్లి తమ వాదనలు వినిపించగా ఇటీవల ఎంపిపిపై అవిశ్వాసము పెట్టవచ్చని నిర్మాణము వెల్లడించింది. ఈ నేపథ్యంలో అన్ని మండలాలలో మళ్లీ ఎంపిపిలపై అవిశ్వాసము తెరపైకి వచ్చింది. ఎంపిపిలో రేసులు ఉన్నా తిరుగండ్లపల్లి ఎంపిటిసి సభ్యులు గండికోట రాజమణి హరికృష్ణ అంతంపేట, శివన్నగూడ, దామెర భీమనపల్లి, ఎంపిటిసిలు మద్దతు పలికారు. అప్పట్లో రాజగోపాల్ రెడ్డితో వెళ్లిన ముగ్గురు ఎంపిటిసిలు రామ్‌రెడ్డిపల్లి, లెంకలపల్లి, కుల బాక్స్ పల్లి, ఎంపిటిసిలు తిరిగి ప్రస్తుతము కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతము కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముగ్గురు ఎంపిటిసిలు రాజమణి హరికృష్ణకు మద్దతు తెలుపుతారా లేదా అనే మీ మాంసం లో ఉన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము రావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసిలు, ఎంపిపి పదవి ఆశిస్తారా లేక బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసిలకు మద్దతిస్తారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికార పార్టీలో ఉన్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రంగ ప్రవేశం చేస్తే కాంగ్రెస్ ఎంపిటిసిలే ఎంపిపి పదవి దక్కించుకుంటారు. కానీ కాంగ్రెస్ ఎంపిటిసిలతో కలుపుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరి ఎంపిపి అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఆ దిశగా నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఈనెల 30న జరిగే అవిశ్వాసము ప్రతిపక్షంతో ఉన్న బిఆర్‌ఎస్ ఎంపిపి పదవిని తగ్గించుకుంటారా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దక్షించుకుంటుందా ఎవరి ఖాతాలో ఎంపీపీ పదవి పడుతుందో ఈనెల 30 వరకు వేచి చూడాల్సింది.

## నేడు రాములబండలో రథోత్సవం

**★ పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి**



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ దోమలపల్లి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ ఉదయం 6 గంటలకు రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొనున్నారు. గ్రామంలో దేవస్థానానికి పూర్వ వైభవం తేవడానికి దృఢ సంకల్పంతో నూతన రథమును చేయించినట్లు తెలిపారు. 22వ తేదీన నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు దోమలపల్లి శశిధర్ రావు, దోమలపల్లి ప్రభాకర్ రావు, హరికృష్ణ, సందీప్, గ్రామ మాజీ సర్పంచ్ రూపని పెద్దులు జయమ్మ, శంకర్ గౌడ్, సతీష్, మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

**ప్రజాపక్షం/మునగాల :** రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో ఎక్కడైన బోర్‌వేల్స్ రిఫేర్ ఉన్నాయో గుర్తించి వాటిని వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులకు అదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో నీటి ట్యాంకును, గణపవరం రోడ్డులో ఉన్న నీటి ట్యాంక్‌ను ఆయన పరిశీలించారు. నీటి ఎద్దడి విషయంలో అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీవో భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మె తప్పదు



మెయిన్ లో...

## ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు



## మహిళలకు కత్తెర్ల బహూకరణ



ప్రజాపక్షం/ రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ ఎన్ఏసీ సంస్థ వారు కత్తెర్లను బహూకరించారు. గత మూడు నెలలుగా గ్రామంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తమ సొంత డబ్బులతో సహకారంగా ఉంటుందని, ప్రతి మహిళ తన సొంత కాళ్ల మీద నిలబడి వాళ్ల సొంత అవసరాల సహకారంగా కుట్టు మిషన్లు ఎన్ఏసీ సంస్థ వాళ్లు అందించడం సందర్భంగా వారికి తమ వంతు సహాయంగా కత్తెర్లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నవ్య, పావిరాల మచ్చగిరి, బైకాని నర్మద, నరసింహ, జనపాల లక్ష్మణ్, గట్టు నరసింహ, నాంపల్లి ఉమా రాణి, మాధవి, వసంత, శ్రీలక్ష్మి , పూజ పాల్గొన్నారు.

## స్వల్పకాలిక చికిత్స ద్వారా కుష్ఠువ్యాధి నయం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : స్వల్పకాలిక చికిత్స ద్వారా కుష్ఠువ్యాధిని నివారించవచ్చుని డిప్యూటీ పారమెడికల్ అధికారి మాతంగి సురేష్‌బాబు తెలిపారు.గురువారం పట్టణంలో కుష్ఠువ్యాధి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన మాట్లాడారు. కుష్ఠువ్యాధిని పూర్తిగా నివారించడానికి ఆరోగ్యశాఖ ఈ నెల 11 నుండి 24 వరకు సర్వేనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజులు ఆశా కార్యకర్తలు 20 ఇండ్లు సందర్శించి చర్మం మొద్దుబారటం,రాగి రంగు ఆకారంలో స్పర్శలేని మచ్చలను గుర్తించి పరీక్షల అనంతరం బహుళ ఔషధ చికిత్స ద్వారా మందులు అందించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రామకృష్ణ, ఆశా ఇందిరా పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/మునగాల : ఇటీవల బీసీ కులాల్లో సంఘాలు, ఓసి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం శుభశుచికమని అదే విధంగా నాయి బ్రహ్మణలకు కూడా ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నాయి బ్రహ్మణ జిల్లా నాయకులు బెజవాడ గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రహ్మణలు కులవృత్తిపై జీవిస్తున్న వారికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా రాజకీయంగా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఎంఎల్ఏ పద్మావతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కూలీలు శ్రమకు తగిన వేతనం పొందాలి

ప్రజాపక్షం/మునగాల : ఉపాధిహామీ కూలీలు పనికి తగిన శ్రమను చేసి ఎక్కువ వేతనం పొందాలని మండల ఎపీవో శైలజ అన్నారు. గురువారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ కూలీలు శ్రమకు తగిన పనిచేసి ఎక్కువ వేతనం పొందాలని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనికి వెళ్లి ఎండ సమీపిస్తున్న తరుణంలో పనులు ముగించుకోవాలని సూచించారు. కూలీలు తప్పని సరిగా పనులకు హాజరుకావాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి రెడ్డి సులోచన, మేట్లు సురేష్‌నాయక్, పవన్‌నాయక్, ఉపేంద్ర, అఫ్సర్, సిరికొండ వీరయ్య తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : జాతీయ రహదారిపై గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం టిఎస్07 యుకె4456 నెంబరు గల లారీ డ్రైవర్ హైదరాబాద్ నుండి సూర్యాపేట వైపు వెళుతుండగా, నార్కట్‌పల్లి గ్రామ శివారులోని నల్లగొండ ప్లైఓవర్ బ్రిడ్జి ఎన్‌హెచ్65 అవుట్ స్కర్ట్స్‌పై సుమారు 55 నుండి 60 సంవత్సరాల వయస్సు గల బిచ్చగాడిగా కనిపించే పాదచారిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు నార్కట్ పల్లి ఎస్ఐ నర్రా అంతి రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

ప్రజాపక్షం/కొండమల్లేపలి : గత వారం మండల పరిధిలోని కొంత మంది మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన కొంత మంది బిఆర్ఎస్ నాయకులు, గుడి తండా గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, నాయకులు ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎంఎల్ఏ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. రాబోయే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. పార్టీ నాయకులు అందరు ఎలాంటి భేదాలు లేకుండా ఐక్యతతో పనిచేసినప్పుడే పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు కొడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, తోటపల్లి కిరణ్, మత్స్య శాఖ చైర్మన్ శక్రునాయక్, బాలునాయక్, నాగేష్, బాలు, నాగునాయక్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మండల నాయకులు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాద్గుల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి జగన్, శంకర్‌నాయక్, మంగ్యానాయక్, జనార్ధన్, వరికుప్పల శ్రీను, మధునాయక్, పాండునాయక్, రమేష్‌నాయక్, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి చండూరు మండల అధ్యక్షుడిగా ముదిగొండ ఆంజనేయులు

ప్రజాపక్షం/చండూరు : భారతీయ జనతా పార్టీ చండూరు మండల అధ్యక్షుడుగా చామలపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఆంజనేయులు నియమితులైయారు. బుధవారం నల్లగొండలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడుగా ఎన్నికైన ముదిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ చండూరు మండలంలో పార్టీ అబివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ,నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ మోడీ ప్రభుత్వ అబివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తు రాబోవు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పార్టీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాసాల జనార్ధన్‌రెడ్డి , పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గోలి మధుసుధన్‌రెడ్డి, యాస అమరేందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా, జిల్లా పార్టీ కార్యదర్శి దర్శణం వేణు,నాయకులు బోడ ఆంజనేయులు, శ్రీధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి : ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని వెలిదండ గ్రామంలో అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోర్లు, కాల్వ కింద ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాశెట్టి అంజయ్య, జనగాని సాంబయ్య, గండు నాగేశ్వర రావు,కామల్ల శ్రీను,కారింగుల బ్రహ్మయ్య, కామళ్ల పీటర్,నాగయ్య,సైదులు, రమేష్,లక్ష్మయ్య, ముత్తయ్య, యల్లయ్య, భిక్షం,తాలూరి సూర్యం, ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలై ఉండాలి



ప్రజాపక్షం/కోదాడ : కళాకారులు ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలై ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ కలాలను, గళాలను శ్రామికవర్గ ప్రయోజనాల కోసం అంకితం చేసినవారే నిజమైన కళాకారులని అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న అన్నారు.గురువారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ దేశంలో ఫాసిస్టు ప్రమాదం కారు మబ్బులా కమ్ముకుంటుందని రాజకీయాల్లో మతాన్ని చూపిస్తూ ప్రజల మధ్యన విద్వేషపు ఆగాదాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. గత చరిత్రను వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ శక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని,గ్రామాల్లో తాగునీటి కొరతను తీర్చేందుకు చెరువులు నింపాలని తెలియజేశారు.సమావేశంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి సైదులు, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న, కోశాధికారి గండు నాగేష్, పశ్య నర్సిరెడ్డి,పవన్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం సబ్ స్టేషన్ పరధిలో గ్రామాలకు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33/11కెవి సబ్ స్టేషన్ ఫీడర్ కింద గల చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో అంతరాయానికి విద్యుత్ వినియోగ దారులందరూ విద్యుత్‌శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎన్నికైన భాస్కర్

ప్రజాపక్షం/అనంతగిరి : ఆత్మహత్యలకు కారణాలు నివారణ మార్గాలపై యూనివర్సిటి ఆఫ్ బరోడాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు మండలంలోని అమీనాబాద్‌కు చెందిన సైకాలజిస్ట్ గ్లోబల్ మోటివేటర్ మల్లేపల్లి భాస్కర్ రాసిన ఆర్టికల్ అంతర్జాతీయ సదస్సుకు ఎంపికఅయిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వారి పరిశోధనలో భాగంగా ఆత్మహత్యల నివారణలో మానసిక శ్రేయస్సుపై హార్ట్‌ఫుల్ నెస్ ఆధ్యాత్మిక సాధన ప్రభావం అనే అంశంపై అంతర్జాతీయ గుర్తింపు పొందినందుకు గ్రామస్తులు, భాస్కర్‌ను అభినందించారు.

## ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన ఎంపిపి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ ఫుడ్ కోర్ట్‌ను గురువారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను సరసమైన ధరలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, మండల నాయకులు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, మాజీ ఎంపిటిసిలు మాద్గుల యాదగిరి, శంకర్‌నాయక్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, ఎండి. ఖదీర్, సాయి, జితేందర్, కుమార్, సేవానాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలి

ప్రజాపక్షం/నేరేడుచర్ల : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి తెలంగాణ ప్రజానీకాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేయడం విడ్డూరంగా ఉందని తెదేపాప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య గురువారం ఒక ప్రకటలో అన్నారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పదేళ్లకాలం పాటు రాష్ట్ర మంత్రిగా ఉన్న మీరు రైతురుణమాఫీ చేయడం పట్ల కనీస శ్రద్ధ పెట్టలేదన్నారు. రాష్ట్ర ఖాజానా అప్పుల కుప్పగా మార్చి మీ పాలనలో సిఎం నుండి మంత్రులు, పలువురు నాయకులు దోపిడి చేసినారనీ, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కేవలం వందరోజులు లోపు హామీలు అమలుచేయలేదని ప్రజలను రెచ్చగొట్టడం సరైయనది కాదన్నారు. రాష్ట్రాన్ని ఆగమాగం చేసిన మీరు నెలల వ్యవధిలో అభివృద్ధి చేయలేదనడం విడ్డూరంగా ఉందని మంత్రి జగదీష్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు.

## పిల్లలమర్రి ఎరకేశ్వర లక్షల విలువైన వస్తువుల బహుకరణ

ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ : సూర్యాపేట పట్టణానికి సమీపాన ఉన్న పిల్లలమర్రిలోని రాకేశ్వర ఆలయానికి రూ. 3.86 లక్షల విలువైన వెండి వస్తువులను బహుకరించినట్లు దేవాలయ కమిటి సభ్యులు, పూజారులు తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన మరికంటి రాజశేఖర్‌రావు, వనజ దంపతులు, డాక్టర్ ఆదర్స్ పేరుమీద వెండి వస్తువులు అందజేశారు. వెండి పుర్రెల మాల, మారేడు దలల దండలు బహుకరించినట్లు దేవాలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# ప్రజాసేవ కొసం అడుగులు

## జెడ్‌పిటిసి గోలి ప్రణీత

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రజాసేవ కొరకే పాటుపడతానని అందులోనే ఆనందం సంతోషం ఉందని జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈసంధర్భంగా కుంభం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి గోలి దంపతులను పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం గోలి ప్రణీత విలేఖరుల తో మాట్లాడారు.ప్రజాసేవకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పెట్టింది పేరని వారికి ప్రజల ఆశీర్వాదం ఉందని వారి నాయకత్వం లో అభివృద్ధి చేసుకోవడానికి పార్టీలో చేరారని తెలిపారు.బీబీనగర్ గ్రామాభివృద్ధి కోసం తాను 2001లో గ్రామ సర్పంచ్ గా పనిచేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. మండల ప్రజల ఆశీర్వాదం తో ఎంపీపీగా మండల అభివృద్ధి కోసం సేవలను ప్రజలు మరిచిపోరని జడ్పి స్టాండింగ్ కమిటీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ సేవలు కొనసాగిస్తున్నానని అన్నారు. నిరంతర సేవ దృష్టా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆమె చెప్పారు.ఈ చేరికల కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సురగంటి సత్తి రెడ్డి ఎంపిటిసి సభ్యులు గోలి నరేందర్ రెడ్డి ఎండి అక్బర్,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్త మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి



టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నారగోన్ మహేష్ పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్ నాయకులు మంగ అశోక్ సన్నిబోయిన ప్రసాద్ కాసుల సత్యనారాయణ నరేందర్ శ్రీనివాస్, వీరితో పాటు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి

**ప్రజాపక్షం/నందికొండ :** ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని గురువారం నల్లగొండ జిల్లా అటవీ శాఖ అధికారి పి రాజశేఖర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, స్థూప వనం, ధ్యానవనాన్ని సందర్శించిన అనంతరం అక్కడ ఉన్న మహాస్తూపాన్ని, దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు. అక్కడ బౌద్ధ వారసత్వ థీమ్ పార్కును,స్థూపాన్ని శిల్పాలను, వాటి ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత నాగార్జున కొండకు బయలుదేరి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు వీరితో పాటు స్థానిక అటవీశాఖ అధికారులు ఉన్నారు.

## ఎంపి సీటు బిసిలకే కేటాయించాలి

**ప్రజాపక్షం/ వలిగొండ :** భువనగిరి పార్లమెంట్ సీటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓట్లు వేసేది మేము సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి రాజకీయ పార్టీ మోసపూరిత మాటలు తప్ప బీసీలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు.

## కన్ను కోల్పోయినా పెన్షన్ రాలే

**ప్రజాపక్షం/ఆలేరు :** ఒక కన్ను పూర్తిగా కోల్పోయింది మరోకన్నుపాక్షికంగా చూపు కోల్పోయిన తనకు పెన్షన్ రాలేదు అని ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన తండా యాదమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ గత ఐదు ఆరు సంవత్సరాలు వికలాంగుల పెన్షన్ వచ్చేది రైల్వే కి గత సంవత్సరం జూలైలో వెళితే సదరం సర్టిఫికెట్ పర్సంటేజ్ ఇవ్వలేదు మళ్లీ రీ ఆ సిస్ వెంటికి దరఖాస్తు చేసిన గత తొమ్మిది నెలలుగా పెన్షన్ రావడం లేదు రీ అసెస్మెంట్ కు పిలవడం లేదు అలాగే వితంతు పెన్షన్ కూడా ఉంది కనీసం ఆ పెన్షన్ అన్న ఇప్పించగలరని అధికారులను వేడుకున్నది.

## పల్లెదవాఖానలో విధులు సక్రమంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వీరారెడ్డి పల్లి పల్లె దవాఖానను గురువారం యంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె ధావాఖానలో డ్యూటీ చేయాల్సిన డాక్టర్, మండల కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్ లో విధులు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు.దీనిపై డాక్టర్ పొంతన లేని సమాధానము చెప్పడంతో వారిపై యంపీపీ, యంపీటీసీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** సీజనల్ వ్యాధుల నుండి ప్రజారోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో రెండు,మూడునెలల నుండి విష జ్వరాలు,కీళ్ల నొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఆయా గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి



గ్రామాలలో విస్తరిస్తున్న విషజ్వరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, మేగద రాములు, సిద్దిల వెంకటయ్య, కాల్వ వెంకటేశ్వర్లు, అన్నపునేని మాధవరావు, బండి గోపి, కోటేశ్వరరావు, అనంతుల వెంకట్‌నారాయణ, సైదులు, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీలో భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జిల్లా శిశు వయోవృద్ధుల వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 2లో గురువారం బేటి పడావో బేటి బచావో కార్యక్రమం నిర్వహించారు. భేటీ జన్మోత్సవం సందర్భంగా అమ్మాయిలను చదవనిద్దాం, వారిని ఎదగనిద్దామని పిలుపునిచ్చారు.జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు బాలింతలకు చీరలు,పుట్టిన ఆడబిడ్డలకు డ్రెస్సులు పంపిణీ చేశారు. అనంతరం పోషణ్ పక్వాడ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తుర్కపల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయ రాణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు భార్గవి,మనీషా, టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, ఆడబిడ్డల తల్లులు, మహిళలు శిరీష,మానస,చిగుర్ల రాజమ్మ, రేణుక, స్వప్న, మమత ,ప్రేమలత, మమత పాల్గొన్నారు.

## బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ గా ప్రదీప్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా శనిగరం. ప్రదీప్ ని నియమిస్తూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నల .చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు తండ. క్రిష్ణ గౌడ్ గురువారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పజెప్పినటువంటి మండల అధ్యక్షులకు తండ కృష్ణకు పన్నాల. చంద్రశేఖర్ రెడ్డికి అదేవిధంగా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మండల



నూతన కన్వీనర్ ప్రదీప్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాల్గ అశోక్, నాగరాజు, సతీష్, మురళి పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన చామల

**ప్రజాపక్షం/ మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నేవూరి మహిపాల్ రెడ్డి ఇటీవల మృతిచెందరు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, బీసు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, నాయకులు మలిపెద్ధి మల్లారెడ్డి, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్ రెడ్డి సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణ పరిధిలోని గుడిబండ ఫ్లైఓవర్ వద్ద ద్విచక్ర వాహనంపై నుండి పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి వైజాగ్ వెళ్తున్న మహంకాళీ సుధాకర్ వ్యక్తి తన ద్విచక్ర వాహనం వెళ్తున్న క్రమంలో ప్రమాదంకు గురైనట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేడు రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ లక్ష్మి మోటార్స్ మెట్టు మంగేష్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు ఓ సత్యనారాయణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి మోటార్స్ అధినేత మెట్టు మంగేష్ మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీలో శ్రీ లక్ష్మి మోటార్స్ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మెగా సర్వీస్, ఎక్స్చేంజ్ కార్నివాల్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు, ఉత్సాహవంతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం చేయాలని కోరారు.

## జోరుగా నకిలీ పాస్ పుస్తకాల కలకలం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలో జోరుగా నకిలీ పాస్ పుస్తకాల కలకలం రేపింది. కోదాడ, హుజూర్‌నగర్ మీసేవా కేంద్రాల్లో నకిలీ పాస్ పుస్తకాల తయారీ కోదాడలో ఒకరు హుజూర్‌నగర్‌లో మరొకరు. ఎకరానికి రూ.3వేలు ఇస్తే చాటు నకిలీ పాస్ పట్టా బుక్ రెడీచేసి ఇస్తున్నట్లు సమాచారం తెలిసింది. గతంలో ఎప్పటి నుండో ఈ నకిలీ పాస్ పుస్తకాల బాగోతం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఒక్కొక్కరి పేరు మీద 10 నుండి 100 ఎకరాల వరకు నకిలీ పాస్ పుస్తకాల ధృవీకరణ పత్రాలు జారీ అయినట్లు సమాచారం.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలే ఈ మాఫియాకు తెరలేపినట్లు, గుట్టు చప్పుడు కాకుండా అమాయకులను ఆసరాగా చేసుకుని ఈ నకిలీ పాస్‌పుస్తకాల దందా కొనసాగినట్లు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై సమగ్రమైన దర్యాప్తు జరిపి నకిలీ పాస్ పుస్తకాల దందాను అరికట్టవలసిందిగా కోరుతున్నారు.

## అక్రమ మైనింగ్ చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** అక్రమ మైనింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని చింతలపాలెం తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అటవీశాఖ క్షేత్ర అధికారితో మైనింగ్ జరిగే ప్రాంతాలు చింతలపాలెం, నెమలిపురిలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ భూమిని ఆక్రమించుకుని ఎవరైనా మట్టిని తరలిస్తే నోటీసులు పంపిస్తామని అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి అటవీచట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు పౌరులందరూ సహకరించాలని ఎస్ఐ సైదిరెడ్డి కోరారు.జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే సూచనల మేరకు గురువారం మండల కేంద్రంలో ఎస్ఐ సిఐఎస్ఎఫ్, పోలీస్ సిబ్బందితో కలసి పోలీస్ కవాతు నిర్వహించారు.మండలంలోని దొండపాడు గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేశారు.కార్యక్రమంలో చింతలపాలెం హెడ్ కానిస్టేబుల్ కమలాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేతి పంపులకు మరమ్మతులు



**ప్రజాపక్షం/అనంతగిరి :** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గురువారం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డులలో నెలకొని ఉన్న నీటి కొరతను అధిగమించేందుకు గ్రామంలో ఉన్నటువంటి చేతి పంపులకు మరమ్మత్తులు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జీపీ సిబ్బంది, మైకానికల్‌లు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** టా(ప్రా సౌజన్యంతో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు ఈ నెల 22న యుటిఎఫ్ భవన్ బస్ స్టాండ్ దగ్గర నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్‌లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి,కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతుందని, రిటైర్డ్ ఉద్యోగులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రహదారిపై చెక్ పోస్ట్ ఎర్పాటు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** పార్లమెంటు ఎన్నికలకు నగారాతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న విషయం తెలిసిందే, అందులో భాగంగా మండల పరిధిలో తిరుగండ్లపల్లి రహదారిపై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి శ్రీనివాసులు చెక్పోస్టును ఏర్పాటు చేశారు. రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ ఎండి బషీర్, పాండురంగారెడ్డి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని డి రేపాకగ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సూరారం ఎల్లమ్మ కుటుంబానికి కృషి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో13000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కృషి యూత్ క్లబ్ కి రాపాక గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు, ఉపాధ్యక్షులు గొలుసుల నరేష్, మొల్కాపురి ప్రశాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తీదేడు అంగన్వాడీలో పోషణ పక్షం



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని తీదేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సుపర్వైసర్ ఎలుగాపురి అంజమ్మ ఆధ్వర్యంలో గురువారం పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. కిశోరబాలికలు రక్తహీనత బారిన పడకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు అహారంలో పప్పు, ఆకుకూరలు, చిరుధాన్యాలను సమతుల్యంగా తీసుకొని వ్యక్తిగత భద్రత పాటించాలని ఆమె సూచించారు. చిరుధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎర్రాడి వెంకటమ్మ, స్వప్న, లక్ష్మి , కవిత ఆయాలు, ఆశాలు అంజమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## బాలింతలు రోజు పౌష్టికాహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మర్రిగూడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.గర్భిణీలు, బాలింతలు రోజు తీసుకునే ఆహారంలో పోషక విలువలు లేకపోవడం వలన రక్తహీనతకు గురి అవుతున్నారని సూపర్‌వైజర్ యశోద అన్నారు. ఆహారం లో చిరుధాన్యలు, ఆకుకూరలు తీసుకోవాలని అవగాహన కల్పించామన్నారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాబ్యాసం చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, విమలాదేవి పాల్గొన్నారు.

# ధర్నాకు తరలిన పంచాయతీ కార్మికులు



**ప్రజాపక్షం/నాంపల్లి :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) నాంపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో గురువారం ఛలో హైదరాబాద్ పంచాయతీ రాజ్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులపైన గుదిబండలా ఉన్న మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 7, 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా పోస్టింగ్ కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ అమలు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని ఛలో హైదరాబాద్ పంచాయతీ రాజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ధర్నాకు తరలివెళ్ళిన వారిలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి నరేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బనబోయిన వెంకటయ్య, మరియమ్మ, వైష్ణవి, యాదగిరి, స్వామి, జైపాల్, వెంకటయ్య, నిరంజన్, ఎల్లయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, రాములమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

## ఎద్దు పొడిచి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/చింతపల్లి :** పశువులపాకలో ఎద్దు బెదిరి పొడవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చౌవుళ్లతాండకు చెందిన ఇస్లావత్ దేన్య (55) తన సొంత వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, పశువులు, గేదలు, మేకలను సాదుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మూగ జీవాల రక్షణ కోసం ఓ గుడిసెను ఏర్పాటు చేసి రాత్రి సమయంలో వాటిని అందులో ఉంచేవాడు. ఈ క్రమంలో దేన్య ప్రతి రోజు రాత్రి మూగ జీవాల కాపలగా పశువుల పాకలోనే పడుకునేవాడు. రోజు మాదిరిగానే బుధవారం రాత్రి పశువులపాకలో ఎద్దులకు మేత వేస్తుండగా ఎద్దు బెదిరి దేన్య తలపై, మెడపై బలంగా పొడవడం జరిగింది. దీంతో దేన్య అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన విషయాన్ని గ్రామస్తులు తెల్లవారుజామున గమనించి దేన్య భార్య బిచ్చి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో మృతుడి భార్య బిచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** వివిధ పనుల నిమిత్తం సూర్యాపేట పట్టణానికి వచ్చే ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్ అన్నారు. గురువారం పివిసి సుధాకర్ ఆర్థిక సహకారంతో సూర్యాపేట మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉంటున్న దృష్ట్యా బాటసారులు ఈ చలి వేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుధాకర్ పివిసి ఎంతో మందికి జీవనో భృతి కల్పించడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మావంతుగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు.

## అక్రమ పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 27, 28, 239, 99, 240 238లో గల భూమిని గత 50 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం పేద మాదిగలకు కేటాంచడం జరిగిందని, అప్పటి నుండి వారు ఈ భూమిని సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని కాని గత బిఆర్ఎస్ హాయాంలో బండకొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్దాస్ బిక్షమమ్మ భర్త వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీని అడ్డు పెట్టుకొని తనకు అనుకూలమైన వ్యక్తులకు లంచాలు ఇచ్చి మాదిగలకు ఉన్నటువంటి భూమిని వేరేవాళ్ళ పేరుపై పట్టా చేయించి అక్రమాలకు పాల్పడ్డారని తక్షణమే అక్రమ పట్టా చేసిన అట్టి భూములకు రైతు బంధు నిలిపివేసి, పట్టాలను రద్దు చేసి విచారణ జరిపించి పేద మాదిగలకు భూమిని కేటాయించాలని కోరుతూ గురువారం గోపాల్దాస్ యాదగిరి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

## ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) టి. పూర్ణచంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ తహసిల్దార్లు, ఎంపీడీవోలతో పాటు సెక్టర్ ఆఫీసర్లకు రాబోయే లోక్‌సభ ఎన్నికలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అందరూ సెక్టార్ ఆఫీసులకి తగు సూచనలు, విధుల గురించి తెలియపరచి ఎన్నికలు సజావుగా జరిగేటు వారి బాధ్యతల్ని నిర్వహించాలని ఆదేశించారు. వారి విధులు చాలా కీలకమని అందుకని ప్రతిదీ చాలా జాగ్రత్తగా పరిశీలించి వారి విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఈవీఎంలపై కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సులో ఇద్దరు మాస్టర్ ట్రైనర్స్‌చే అందరూ అధికారులకి ఎన్నికల సంబంధించిన పిపిటి ద్వారా సదస్సు నిర్వహించారు.

## సిపిఐ కార్యకర్త సాయిలు మృతి బాధాకరం...



**ప్రజాపక్షం/దేవరకొండ :** సిపిఐ ఎల్లారెడ్డిబావి గ్రామశాఖ సినియర్ సభ్యులు కామ్రేడ్ సాయిలు(60) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారని ఆయన మృతి బాధాకరం అని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి అన్నారు. గురువారం సాయిలు పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి, పులమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు గంగిడి రాంరెడ్డి, జక్క మాధవరెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి శ్రీపతి భూపాల్‌రెడ్డి, జక్క హన్మంత్‌రెడ్డి, వెంటయ్య, కృష్ణయ్య, శ్రీను, వెంకటయ్య ఉన్నారు.

## నగదు సీజ్



**ప్రజాపక్షం/డిండి :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తూ లావాదేవీల విషయంలో స్పష్టమైన సమాచారం ఎలక్షన్ కమిషన్ ఇవ్వడంతో డిండి పట్టణంలో పోలీస్ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ. 2,44,000లను సీజ్ చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

## నాటుసారా పట్టివేత

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మండలంలోని ఐలాపురం గ్రామం నుంచి ఆటోలో 31లీటర్ల నాటుసారాను మిర్యాలగూడకు తరలిస్తుండగా నిఘా పెట్టిన ఎక్సైజ్ సిబ్బంది గురువారం పట్టుకున్నారని ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిందితుడు ధనావత్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకోని ఆటోను స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఎస్ఐలు రాఘవేందర్, లావణ్య, కానిస్టేబుళ్లు శ్రీవాని, ఎండి.లతీఫ్, అనిల్‌కుమార్, సుభాష్, ప్రభువరలు ఉన్నారని తెలిపారు.

## నగదు పట్టివేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా టూటౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో పోలిస్ స్టేషన్ సిబ్బందితో కలిసి నందిపాడు బైపాస్ వద్ద గురువారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి వద్ద రూ.3,04,327 పట్టుకున్నారు. ఆ డబ్బులకు సంబందించి సరైన పత్రాలు చూపించనందున డబ్బులను సీజ్ చేసి జిల్లా ట్రెజరీకి తరలించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు.

## రూ.10 లక్షల నగదు పట్టుబడి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక వ్యక్తి వద్ద పది లక్షల రూపాయలు దొరకగా అట్టి డబ్బులు పట్టుబడి చేసినట్లు నార్కట్ పల్లి ఎస్ఐ అంతి రెడ్డి తెలిపారు.